# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 27-09-2025 పేజీలు : 7


వరంగల్, సెప్టెంబర్ 26 :

స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో సైరన్ మోగనున్నది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ జూంబరు 9 జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియకు ఈసీ శ్రీకారం చుట్టనున్నట్లు తెలిసింది. శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నికల కమిషన్, చీఫ్ సెక్రటరీ, డీజీపీ, కలెక్టర్లు, ఎస్పీలతో స్థానిక ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సమావేశానంతరం ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం వరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్నదని తెలుస్తున్నది. ఎన్నికల కమిషన్ ఇప్పటికే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల నిర్వహణ అధికారులకు శిక్షణ కూడా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితమే బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసి బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు ఇతరులకు ఏయే స్థానాలు రానున్నాయో జాబితాలను సీల్డ్ కవర్‌లో పంపించాలని అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం ఈ మేరకు వాటిని సిద్ధం చేసి పంపించింది.

# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్

- నేడు షెడ్యూల్ విడుదల చేయనున్న ఎన్నికల కమిషన్ ?
- ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు





### ఊర పందులకు ఆవాసంగా

## ప్రభుత్వ భవనాలు

4 లో..

- ఇష్టారాజ్యంగా వాడుకొంటున్నారు పందుల యజమానులు
- లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించింది ఊర పందులకేనా
- అధికారులు కన్నెత్తి చూడని వైనం



### సంగెం మండలంలో

## బస్సు ప్రమాదం..

ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం

7 లో..

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**-సిడిపిఓ డేబోరా**



**రాయపర్తి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:** పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వర్ధన్నపేట సీడీపీఓ డేబోరా అన్నారు. శుక్రవారం మండలంలోని సన్నూరు గ్రామంలో ని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ జహీదాబేగం అధ్యక్షతన పోషణ్ అభియాన్ వారోత్సవాలలో భాగంగ గర్భిణీలు, బాలింతలు, గర్భవతులకు అంగన్వాడి పిల్లలకు మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి లో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు చేయడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ డెబోరా మాట్లాడుతూ పోషకాహార లోపం వల్లనే అనారోగ్యాలు ఏర్పడతాయని దీనిని నివారించడం కోసం ప్రతి గర్భిణి ,బాలింతలు, తల్లులు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే గుడ్లు, పాలు, ఆకుకూరలు తీసుకొని ఆరోగ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మాధవి లత,అంగన్వాడీ టీచర్లు జహీదాబేగం, మంజుల, శ్రీలత, సునీత, జ్యోతి, యాకూబీ, భారతి, కృష్ణవేణి ,సంగీత, విజయ రాణి, చంద్రకల గర్భిణీలు, బాలింతలు, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వీర నరీ చాకలి ఐలమ్మ 130 వ జయంతి

**చెన్నారావుపేట సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేయడం జరిగింది. చెన్నారావుపేట రజక కుల పెద్ద చాపర్తి రాజు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల పోరాట పటిమను ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, వీర వనిత, వీరనారి,చాకలి ఐలమ్మను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని ఆమె యొక్క జ్ఞాపకాలను గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రి రమేష్, ఉప్పుల రాజకుమార్ ,మద్రి మధుకర్ ,గట్ల కృష్ణయ్య, పరకాల కొమురయ్య, మడుప రాజ్ కుమార్ డాక్టర్ వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్,మండల కేశవులు, మండల మల్లయ్య ,చిరుతం రాజు ,మీసేవ కృష్ణ , గుడిశాల స్వామి, చిలుకూరి కిరణ్, శంకేసి ప్రమోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఐఎంఏ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

**- తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి నృత్యాలతో అలరించిన మహిళా వైద్యులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ ఆధ్వర్యంలో శుక్రవారంఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వరంగల్ శాఖ అధ్యక్షుడు డా.నాగార్జున రెడ్డి, కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్, కోశాధికారి డాక్టర్ ఎస్ శిరీష్ కుమార్, డాక్టర్ మన్మోహన్ రాజు, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ బందెల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ లింగాపురం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న**

**మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్**



**చేన్నారావు పేట సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు లింగాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించడం జరిగింది.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ సభ్యుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో నూతన గ్రామ కమిటీ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం లింగాపురం గ్రామంలో నూతన కమిటీ ఎన్నికల నియామకం ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని అన్నారు,బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారులి.అనంతరం లింగాపురం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా వేములపల్లి కుమారస్వామి చిన్న ఉపాధ్యక్షులు అజ్మీర మోహన్ తిక్క హరీష్ వర్కింగ్ ప్రెసిడెంట్:- మేరుగ శంకర్ లింగం ప్రధాన కార్యదర్శి గోపతి ఎల్లయ్య అధికార ప్రతినిదిముత్యాలరంజిత్.కార్యదర్శిమూగాలకమలాకర్కోశాధికారి నిమ్మరబోయిన వీరయ్య కార్యవర్గ సభ్యులు బొంత బిక్షపతి.మొట్టిక్య అయిలయ్య.ముమ్మిరెడ్డి లింగారెడ్డి.అల్లెపు బిక్షపతి.తప్పెట నరసయ్య.గుగులోతు బద్రు.వెంగల్ దాసు వీరస్వామి.పాతు సుధాకర్.తిక్క రవి. నియామకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నామిండ్ల సురేష్. మండలం మహిళ ఉపాధ్యక్షులు ఉమా అశోక్. సొసైటీ వైస్ చైర్మన్ మెర్గు యాకయ్య. మాజీ ఎంపిటిసి పసునుటి రమేష్. మాజీ ఉపసర్పంచ్ వేములపల్లి రాజ్ కుమార్. గ్రామ కమిటీ మాజీ చైర్మన్ యందలన కట్టయ్య. సీనియర్ నాయకులు అజ్మీర రాములు బోట్లుపెల్లి కుమార్. నాముజు భాస్కర్. ఒరగంటి రజిత.అజ్మీర శ్రీను. బొంత అశోక్.పుట్ట భద్రయ్య.ఒరగంటి దూరయ్య. తప్పెట రాజేందర్. నాయకులు కార్యకర్తలు. మండల నాయకులు. ముఖ్య కార్యకర్తలు. గ్రామ కమిటీ నాయకులు. కుల సంఘ నాయకులు.ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

**చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**

**ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి: ఎన్నికల అధికారులు శిక్షణ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎంపీడీవో శ్రీవాణి**

**ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించిన మాస్టర్ ట్రైనర్లు బాలాజీ రావు, సుధీర్ బాబు**




**చెన్నారావుపేట సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియుగ్రామపంచాయతీఎన్నికల బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల్లో విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో నల్ల శ్రీవాణి ఆధ్వర్యంలో చెన్నారావుపేటలోని రైతు వేదిక లో నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్, జెడ్పిటిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పశు సంవర్ధక శాఖ వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలనుసమర్ధవంతంగానిర్వహించాలనికోరారు.ప్రజాస్వామ్యం యొక్క బలం పారదర్శక ఎన్నికల నిర్వహణలోనే ఉందని, ప్రతి ఓటు విలువైనదని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. ఎన్నికల విధానాన్ని నిష్పక్షపాతంగా, న్యాయంగా నిర్వహించడం మనందరి బాధ్యత. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి తన విధిని కర్తవ్యబద్ధంగా, చట్టబద్ధంగా నిర్వహించాలి. శిక్షణ ద్వారా ఇచ్చిన సూచనలను అమలులో కచ్చితంగా పాటించడం ద్వారా ఎన్నికలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త పడాలని బాలకృష్ణ సూచించారు.ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లుగా పిన్నింటి బాలాజీ రావు మరియు వి. సుధీర్ బాబు పాల్గొని ఎన్నికల నిబంధనలు, విధివిధానాలు, ఓటింగ్ ప్రక్రియ, కౌంటింగ్ విధానం, ఎన్నికల ఫారములు నింపే విధానం, బ్యాలెట్ బాక్సుల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని ఆమె తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీవాణి తెలిపారు.మాస్టర్ ట్రైనర్ వి.సుధీర్ బాబు మాట్లాడుతూ ఎన్నికలలో ఒక్క చిన్న తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎన్నికల అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. ఎన్నికల నియమావళిని, ఇచ్చిన మాడ్యూల్ ను శ్రద్ధగా అధ్యయనం చేసి ఆచరణలో అమలు చేయాలని సూచించారు.మరో మాస్టర్ ట్రైనర్ పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూఎన్నికల సమయంలో పారదర్శకత, నిష్పాక్షికత, సమయపాలన అత్యంత కీలకమైనవి. ఒక అధికారి తప్పు చేస్తే మొత్తం ప్రక్రియపై అనుమానాలు తలెత్తుతాయి. అందుకే ప్రతిఒక్కరూ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల నియమావళి గురించి అందరికీ స్పష్టమైన అవగాహన ఉండాలి. అనుమానం వచ్చిన సందర్భంలో వెంటనే ఉన్నతాధికారుల సూచనలు తీసుకోవాలి. ఊహాగానాలతో నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు.ఎన్నికల సిబ్బంది లేవనెత్తిన పలు సందేహాలకు మాస్టర్ ట్రైనర్లు పిన్నింటి బాలాజీ రావు, వి. సుదీర్ బాబు సమాధానాలు ఇచ్చారు.చెన్నారావుపేట లోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

# కుండపోత వర్షంలో సైతం ఆగని గురుదక్షిణ నిత్యాన్నదానం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):** ప్రతిరోజూ అనాధలు, పేదలు, రోజువారి వలస కూలీలు, వికలాంగులు,యాచకులు,ప్రయాణికులు, ఆసుపత్రి పరిసరాల్లోని వారికి గురుదక్షిణ నిత్యాన్నదాన సంస్థ నుండి ఆహారాన్ని అందిస్తూ వారి ఆకలి తీరుస్తున్నట్లు గురుదక్షిణ ఎన్జీవో నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్, వాలంటీర్ అరకల సురేష్ తెలిపారు. శుక్రవారం చి.అనీష్ ముముక్షు పూస పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అరవింద్ పూస సహకారంతో అన్నదానం చేపట్టారు. నగరంలో రెండు రోజులుగా కుండపోత ఎడతెరిపిలేని వర్షం కారణంగా రోడ్లమీద ఉండే అనాథలు ఆహారం కోసం అలమటిస్తున్నారు. ఇలాంటి సమయంలో దాతలు అందిస్తున్న సహాయంతో ఆహారం అందించడం ఎంతో పుణ్యకార్యంగా భావించి ఎఫ్ బి హెచ్ ఎస్ సంస్థ నిర్వాహకులు మహేందర్ గత రెండు సంవత్సరాలుగా ఈ నిత్యాన్నదానంలో తమ వంతు సహాయం అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వారి సలహా మేరకు అరవింద్ పూస కుమారుని పుట్టినరోజు వేడుకల నిమిత్తము ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంజరిగింది. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలనుకుంటే ఈ ఫోన్ నెంబర్ లలో 7382874955 9391343822 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి సంస్థ నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**- ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టీబీసీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం**



**సంగెం,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):** తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం,మహిళ లోకానికి స్ఫూర్తి ధీరవనిత చాకలి ఐలమ్మ అని టీబీసీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం అన్నారు.భూమికోసం,భుక్తి కోసం,రెడ్డి పెత్తనం మీద,దొరల దాస్టికాల మీద,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత ఐలమ్మ అని వారి పోరాట స్ఫూర్తితో ముందు నడుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాను పరామర్శించిన మహాజన జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు



**సంగెం,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):** కొన్ని రోజుల కిందట అనారోగ్య కారణంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి ఐఏఎస్ గారి అత్తయ్య విజయలక్ష్మి చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న మహాజన జర్నలిస్ట్ ఫోరం %వీజేఫ్% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %%9 న్యూస్ ఛానల్ సీఈఓ జిల్లా రమేష్ బాబు హైదరాబాద్ లో వారి ఇంటికి వెళ్లి కలెక్టర్ ని వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.జిల్లా రమేష్ బాబుతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు జిల్లా రాకేష్ ఉన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు



**రాయపర్తి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ,ఝాన్సీ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నవభారత నిర్మాత మాజీ భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్జయంతిని ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలలో భాగంగారాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆర్థిక మంత్రిగా,దేశ ప్రధానమంత్రి గా సేవలందించిన స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగావారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి నారు. ఈ కార్యక్రమంలోరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ మన్మోహన్ సింగ్ అన్నారు, ఆర్థిక విధానాలతో దేశంను ప్రగతి పథంలో పయనించిందని,నేటి పాలకులకు మన్మోహన్ ఆదర్శనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, ఏ ఎం సీ వైస్ చైర్మన్ లసరికొండ కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య నాయక్,మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 19న నరకాసుర వధ

**- ఉత్సవాల విజయవంతానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు గుట్ట వద్ద అక్టోబర్ 19వ తారీఖున జరుగు నరకాసుర వధ ఉత్సవములు అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం ఉర్సు కరీమాబాద్ లో ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నరకాసుర వధ ఘనంగా జరుగుటకు మంత్రి కొండ సురేఖ మురళీధర్ సహకారం తీసుకుంటామని అన్నారు. గత 23 సంవత్సరాల నుండి నరకాసుర వద ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించుటకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారద, సిపి సన్ ప్రీత్ సింగ్, మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ లకు వినతిపత్రాలు ఇస్తామని అన్నారు. గత సంవత్సరంలో జరిగిన ఉత్సవాలు లోటు బడ్జెట్ తో జరిగాయని, అందువల్ల ఉత్సవాల విజయవంతానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అధ్యక్షులు మరుపల్ల రవి కోరారు. ఉత్సవ మాజీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు అకాల మరణానికి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి సేవలను గుర్తు చేసుకుని సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించినారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి, దూడే బాల కోమురెల్లి, కోశాధికారి మరుపల్ల గౌతం, ఉప కోశాధికారి కోరె సాంబమూర్తి, సహాయ కార్యదర్శి వనం కుమార్, ఆవునూరి రామన్న, శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శి తవటం నరసింహా, ఆర్గనైజర్ ఆవునూరి ఐలేశం, కార్యవర్గ సభ్యులు మరుపల్ల శివ, గౌడ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడితే రేషన్ కార్డు రద్దు.

**తహసిల్దార్ ముప్పు కృష్ణ.**



**నల్లబెల్లి/సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, అక్రమ కార్యకలాపాలకు పాల్పడినవారికి రేషన్ కార్డు రద్దు చేసి, సంక్షేమ పథకాల నుండి దూరం చేస్తామని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా నాటు సారా తయారు చేసి విక్రయిస్తుండగా, నర్సంపేట ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. అనంతరం ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసి, స్థానిక తహసిల్దార్ ముందు బైండవర్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ, ఇలాంటి అక్రమ నాటు సారా తయారీ, విక్రయాలు లేదా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు సహించబోము. రేషన్ కార్డు రద్దు చేసి, సంక్షేమ పథకాల నుండి తొలగించడమే కాకుండా, ఇక నుంచి ఇలాంటి చర్యలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎక్సైజ్ శాఖ పోలీసులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల గురించి అధికారులకు శిక్షణ కార్యక్రమం



**టేకుమట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జెడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం రోజున టేకుమట్ల మండలంలో ప్రిసీడింగ్ అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల కు శిక్షణ కార్యక్రమం ఆశిరెడ్డిపల్లి గ్రామం లోని రైతు వేదిక లో సమావేశం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహసిల్దార్ కే.విజయలక్ష్మి, మండల పంచాయతీ అధికారి జి.సురేష్, మాస్టర్ ట్రైనర్ కె.హరి ప్రసాద్,సీనియర్ నాయకులు సాగర్ పాలుగొన్నారు.

# ఊర పందులకు ఆవాసంగా ప్రభుత్వ భవనాలు

**ఇష్టారాజ్యంగా వాడుకొంటున్నారు పందుల యజమానులు**

**లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించింది ఊర పందులకేనా**

**అధ్వాన దుస్థితిలో కంపు కొడుతున్న**

**అధికారులు కన్నెత్తి చూడని వైనం**

**మల్హర్, సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రమైన తాడిచెర్ల – కాపురం ఓసిపి బ్లాక్ 01 కింద గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు అందజేసిన పునరావాస స్థలంలో సకల సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించిధ ఆర్అండ్ఆర్ పునవాస స్థలంలో ఒక కమ్యూనిటీ హాల్, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ భవనాలు అన్ని హంగులతో నిర్మాణం పనులు పూర్తి చేశారు. కాగా ఈ భవనాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పూర్తి చేశారో అంతే నిర్లక్ష్యంగా వదిలేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలాది రూపాయల నిధులతో చేపట్టిన భవనాలు పందులకు ఆవాసాలుగా మారి దయనీయ పరిస్థితిలో ఉన్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఈ భవనాలపై పర్యవేక్షణ చేసే నాథుడే లేక ఈ భవనాలు ప్రారంభం కాకుండానే ఊర పందులకు ఆవాసాలుగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు రాజుల సొమ్ము రాళ్ల పాలేన అని ఆరోపిస్తున్నారు. ఈ భవన నిర్మాణ పనులు పూర్తి కావడం కోసం అప్పటి కలెక్టర్, సంబంధిత అధికారులు పలు దఫాలుగా




పర్యవేక్షణ చేసి వేగంగా నిర్మాణం చేయడానికి కృషి చేస్తే ప్రస్తుత అధికారులు వీటి రక్షణ కోసం కనీస చర్యలు తిసుకోక పోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు ఆర్అండ్ఆర్ భవనాలను దుర్వినియోగం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మా భూములు మాకు ఇప్పించండి

**- తాహశీల్దార్ కు వినతి పత్రం అందించిన రైతులు**



**వెంకటాపురం,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ములుగుజిల్లావెంకటాపురంమండలంలోనివాడగూడెం,బెస్తగూడెం,నేలారుపేట గ్రామాల ఎస్సీ,బీసీ వర్గాలకు చెందిన రైతులు బండారుపల్లిలో మా భూములకు ఒంటిమామిడి ఆదివాసీల మధ్య ఉన్న భూ సమస్యకు పరిష్కారం చూపించాలని శుక్రవారం వెంకటాపురం తహశీల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగారైతులు మాట్లాడుతూ..బండారుపల్లి సర్వేనెంబర్ 11,22,23 కు సంబంధించిన భూములను నిరుపేద రైతులమైన మేము మా తాతల,తండ్రుల కాలం నుండి కుటుంబానికి ఎకరం,రెండుఎకరాలు వర్షాధారంపై ఆధారపడి సాగు చేసుకుంటున్న భూములను కొంతకాలం క్రితం ఒంటిమామిడి గ్రామానికి చెందిన ఆదివాసిలు మా భూములంటూ మేము సాగు చేసిన వరి పంటల ధాన్యాన్ని పట్టుకపోవడం జరిగింది. అప్పటినుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి,మండలంలోని తాహశీల్దార్ కార్యాలయానికి తిరుగుతూ మా సమస్యను విన్నవించుకుంటున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వాళ్లకు మాకు మధ్య జాయింట్ సర్వే నిర్వహించి మా భూములు మాకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకల రవి,తాండ్ర పోతురాజు,యాసం కృష్ణమూర్తి,మంచర్ల చిన్న కొమరయ్య,మాచర్ల మల్లయ్య,మంచర్ల లక్ష్మి,రామెల్లదామోదర్,రామెల్లసత్యం,తాండ్రవెంకటేశ్వర్లు,రామెల్ల శేషగిరి,గంగాభవాని,శాంత తదితర రైతులు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామంలో ఘనంగాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**రాయపర్తి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం. కొండూరు గ్రామంలో దేవి నవరాత్రిఉత్సవాలుఘనంగానిర్వహిస్తున్నారుగ్రామయూత్సంఘాల ం కొండూరు లోని యువకులు.మొత్తం ఒకే వేదికగా దుర్గా దేవి నవరాత్రిఉత్సవాలను ్వహిస్తున్నారు. మునుపు ఎన్నడు లేని విధంగా మండలంలోనే భారీ విగ్రహంగా కొండూరు గ్రామంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మిఅవతారంలో భక్తులకుదర్శనమిచ్చారు. గ్రామంలోని పూససతీష్ లక్ష్మీ దేవి కుటుంబసమేతంగా గ్రామంలోని ప్రజలకు భక్తులకు మహా అన్నప్రసాదకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కులాల వారితో కలిసి ఒకే వేదికగా నవరాత్రి ఉత్సవాలు చేయడం హర్షణీయం అని యూత్ సంఘాల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు..

# గంజాయి సరఫరా చేస్తున్న యువకున్నిపట్టుకున్న ఎస్ఐ

**టేకుమట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి న్యూస్ః**ప్రభుత్వ నిషేధిత గంజాయి తో ఒక్క వ్యక్తి టేకుమట్లకి వస్తున్నాడు అనే సమాచారం మేరకు గురువారం ఉదయం 11:30 ప్రాంతాల్లో ఎస్ఐ దాసరి సుధాకర్ తన సిబ్బందితో రామకృష్ణాపూర్(టీ) గ్రామ శివారులో మాటువేసి వుండగా చిట్యాల వైపునుండి వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా ఎస్ఐ పట్టుకొని విచారించగా తన పేరు బొమ్మ రాజేంద్రప్రసాద్ తండ్రి రాజు,టేకుమట్ల మండలంలోనిరామకృష్టాపూర్(టి)గ్రామవస్తవ్యుడు,అతడు హనంకొండలో ప్రస్తుతండిగ్రీఫైనల్ఇయర్ చదువుతున్నఅని,కాలేజీలోజాయిన్అయినప్పటి నుండి స్నేహితుల ద్వారా గంజాయి తాగడం అలవాటు అయినదని, నేను గంజాయి తాగడమే కాక నేను గంజాయి తాగే వారికి అమ్మే వాడినని హైదరాబాద్ లోని దూలపేట ఏరియా లో గంజాయి తక్కువ దరకు దొరుకుతుది అని తెలిసి,తక్కువ దరకు తెచ్చి మా ఊరిచుట్టూ పక్కల గ్రామాలయువతకుకూడా గంజాయి అలవాటు చేసి,వారికి అమ్మి డబ్బు సంపాదిస్తున్నాని తెలిపాడు. అతని వద్ద ఒక్క ఫోన్ మరియు 1.15.కిలోల గంజాయి స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి శుక్రవారం రోజున రిమాండ్ కు పంపామని.ఎస్ఐ సుధాకర్ తెలిపారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**మల్హర్, సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పోరాట యోధురాలు భూమి, భుక్తి విముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనీత చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన తాడిచెర్ల లో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ దొరల గడిలను కులదోసిన నిప్పు కనిక మన తల్లి సాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు పావురాల ఓదెలు, ఉపాధ్యక్షుడు కనుకుల రాకేష్, ప్రధాన కార్యదర్శి పైడాకుల సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పైడాకుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు పైడాకుల రాజ సమ్మయ్య, వీరితోపాటు రజకులు అయిటి పాముల సమ్మయ్య, పైడాకుల రాజేశం, పైడాకుల రాజసమయ్య,నిర్మల రవి, నడిగోట సడవలి, నిమ్మల కేదారి,నస్పూరి కనకయ్య, నడిగొట బాలయ్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి) సెప్టెంబర్26ః** మండల అధ్యక్షులు ముసాపురి కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొరలు రజాకర్ల అరాచకాలను అణచివేసి ప్రజలకు విముక్తిని కల్పించిన మహా శక్తి వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మూసాపురి రవీందర్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల కిరణ్ ఉపాధ్యక్షుడు మూసాపురి కిషన్ నాయకులు పాండురాల వీరస్వామి ఉప్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**రాయపర్తి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతిః**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారంసబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతిక వీర నారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ?????? జయంతి వేడుకలలో భాగంగ రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ పోరాట పటిమను ప్రపంచానికి చాటి చెప్పిన తొలితరం సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ ?????? జయంతి వేడుకలలో భాగంగా ఐలమ్మచిత్రపటానికిపూలమాలలువేసిఘననివాళలర్పించి,జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు.ఈజన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అందరూ ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి,తెలంగాణ సాయుధ పోరాటంలో వారి తెగువను ఉద్యమస్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతిక తెలంగాణ ఐలమ్మ జీవితం



నేటి తరానికి స్ఫూర్తిదాయకం అనీ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు,తొలి తరం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో ఐలమ్మ పోరాట చరిత్ర చెరగని అధ్యాయమని,మహనీయుల ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు.కార్యక్రమంలోతొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, ఏ ఎం సీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య నాయక్, మండల యూత్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి మనుమడి మొదటి పుట్టినరోజు వేడుకలలో శుక్రవారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, లేతకుల మహేందర్ రెడ్డి, నార్లపురం రాజు, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# మూడుచెక్కలపల్లి గ్రామంలో లంబాడ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**-మండల అధ్యక్షులు ధరావత్ భోజ్య నాయక్**

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు ధరావత్ బొజ్యా నాయక్ ఆధ్వర్యంలో లంబాడ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ పదవులను ఎంపిక చేసి ప్రకటించారు.**నూతనంగా ఎన్నికైన కమిటీః**అధ్యక్షులు సపావత్ హుస్సేన్ నాయక్. ఉపాధ్యక్షులు భూక్య రమేష్ నాయక్. ప్రధాన కార్యదర్శులు భూక్య యాకూబ్ నాయక్.బానోతు రవీందర్ నాయక్ (సాయిలు). కార్యదర్శిగా ఇస్లావత్ రాజకుమార్ నాయక్. సభ్యులుగా.సపావత్ లక్ష్మణ్ నాయక్, భూక్య వెంకన్న నాయక్ (డీలర్), మూడు సంగులాల్ నాయక్, సపావత్ సోములు నాయక్, భూక్యా బాలు నాయక్, బానోతు ప్రవీణ్ నాయక్, సపావత్ కిషన్ నాయక్, సపావత్ చంద్రు నాయక్, గూగుల్ సుమన్ నాయక్, భూక్యా రమేష్ నాయక్. లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సపావత్ దేవు నాయక్, గ్రామ లంబాడ పెద్దమనుషులు బానోతు మంగన నాయక్, బానోతు భక్ష నాయక్, ఇస్లావత్ నెహ్రూజీ నాయక్,



మూడు మంజిలాల్ నాయక్, బానోతు శ్రీను నాయక్, బానోతు రమేష్ నాయక్, బోడ సురేష్ నాయక్, సపావత్ మంగణ, యాకు రత్తిరామ్, రవి, భద్రు, యాక్య, అంగోతు కోటి నాయక్, సంగులాల్, గూగులోత్ జగన్, మూడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త కమిటీ గ్రామ సమస్యల పరిష్కారం సమాజ అభివృద్ధికి కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది.. సూపర్వైజర్ సునితాదేవి

**ప్రజా జ్యోతి న్యూస్/నర్మెట్ట :**
పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నర్మెట సూపర్వైజర్ సునీత దేవి అన్నారు. శుక్రవారం మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ %ూ%. రజిత కుమారి అధ్యక్షతన పోషణ్ అభియాన్వారోత్సవాలలో భాగంగా 16/09/2025నుండి 16/10/2025 వరకూఉంటుంది అన్నారు. అనంతరం



బతుకమ్మ సంబరాలను మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్లు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సృజన శోభా దేవి రాంబాయి తారాబాయి రజిత రాధిక మమత జయ నాగమణి ఉమారాణి మరియు మంజుల ఆయాలు రాజమణి అరుణ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ త్యాగస్ఫూర్తి తరాలకు ఆదర్శం

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి**

**తరిగొప్పుల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి :**
నిజాం నిరంకుశత్వానికి, జమీందారీ దోపిడీకి ఎదురు నిలిచి, దొరల గడీల మీద గళం ఎత్తి, రజాకార్లను భయపడకుండా ఎదుర్కొన్న వీరవనిత చాకలి ఐలమ్మ గారు తెలంగాణ రైతాంగ చరిత్రలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించారని జనగామ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి పేర్కొన్నారు.ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి ఆయన మాట్లాడుతూ, “పేదల, కూలీల, బీద రైతుల భూమి హక్కుల కోసం ఆఖరి వరకు పోరాడిన ఆమె ధైర్యసాహసాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. చాకలి ఐలమ్మ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ఒక శక్తివంతమైన స్వరమని, మహిళా లోకానికి ధైర్యం, న్యాయం కోసం నిలబడే సంకల్పానికి ప్రతీక” అని అన్నారు.అలాగే, సమాజంలో అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఐలమ్మ చూపిన మార్గమే నేటి తరాలకు ఆదర్శమని ఆయన పిలుపునిచ్చారు. “మహిళా శక్తి, సామాన్య ప్రజల సంకల్పం ఏకమైతే ఎలాంటి నిరంకుశ పాలననైనా, దోపిడీని కూడా ఎదుర్కొనవచ్చని ఆమె పోరాటం మనకు నేర్పింది అని గంగం నర్సింహా రెడ్డి స్పష్టం చేశారు.చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా ఆమె త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.

## ఐలమ్మ పోరాట పటిమను పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వెయ్యాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 26ః**ఐలమ్మ పోరాటపటిమను, పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని మనందరం ముందడుగు వేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతెలిపారు.శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట ఉద్యమ నాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును పెట్టి సముచితంగా గౌరవించినట్లు తెలిపారు. నాటి రోజుల్లో రజాకారులను, భూస్వాములను ఎదిరించి పోరాడిన యోధురాలని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల తరఫున పోరాడిన వీరనారి ఐలమ్మ రజాకారులు, భూస్వాములపై చేసిన పోరాటం దేశ చరిత్రలో ఎవరు చేయలేదని కాని నేడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఆమె ఉద్యమ చరిత్రను కళారూపాల ద్వారా కాలేజీ క్షేత్రంలో మంత్రుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టి అమలు చేయాల్సిన బాధ్యతను మనందరం తీసుకోవాలని ఆయన సూచించారు.దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ పోరాటాల ఫలితమే రాష్ట్ర ఏర్పాటుకు కారణమని వివరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ త్యాగానికి పోరాటానికి స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ నిలిచారని తెలిపారు. చాకలి ఐలమ్మ జన్మదినాన్ని జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని ఆమె సింబల్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్ గా నిలిచారని తెలిపారు. నాటి రోజుల్లో పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేయడం చాలా గొప్ప సంఘటనని పేర్కొన్నారు.ఆమె ఆశయాలను మన జీవితంలో పాటించాలని వారి త్యాగాలు నేటి తరానికి తెలియజేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రజక సంఘం కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలు

**దామెర, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** దామెర రజక సంఘం కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు మాదారపు రతన్ కుమార్ అధ్యక్షతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాదారపు రతన్ కుమార్ మాజీ సర్పంచ్ రమేష్, సంఘం సభ్యులు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ జయంతి సందర్భంగా అధ్యక్షులు మాదారపు రతన్ కుమార్ మాట్లాడుతూ వీరవనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, అదేవిధంగా ఆనాడు రైతాంగ సాయుధ పోరాటంలో వీర నారి చాకలి ఐలమ్మ, రజాకార ఎదురొడ్డి పోరాటం చేసిన విధానాన్ని కూడా గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకకు



హాజరైన కమిటీ సభ్యులు, కుల సభ్యులు, గ్రామ ప్రజలు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.

# యువత చెడు అలవాట్లు, వ్యాసనాల భారిన పడొద్దు

### ఏడు రోజుల క్యాంపు ముగింపు కార్యక్రమం

### దామెర ఎస్సై అశోక్

**దామెర, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)::** యువత చెడు అలవాట్లు, వ్యాసనాల భారిన పడొద్దని దామెర ఎస్సై అశోక్ తెలిపారు. జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాల, హనుమకొండ యూనిట్ వన్, టూ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం నేటితో ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామెరలో యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముగింపు శిబిర సమావేశానికి దామర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొంక అశోక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సైబర్ మోసాల బారిన పడకుండా సమాజంలో అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని మరియు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా ఉజ్వల భవిష్యత్ నిర్మాణం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథి గా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మల్లాడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని సమాజంలో




పేరుకుపోతున్న రుగ్మతలను నివారించడానికి ముందుకు వచ్చి సమాజంలో చైతన్యం కల్పించాలని తెలిపినారు. అనంతరం ఏడు రోజుల శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వారి యొక్క అనుభవాలు, ప్రతిస్పందనలు తెలియజేసినారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాలంటీర్లను అభినందించడం జరిగింది. ఏడు రోజులు శిబిరంలో చేపట్టిన కార్యక్రమ వివరాలు యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.ప్రవీణ్ కుమార్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు హింగే బాబురావు, పులసాని శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ సదిరం పోచయ్య, పోషిని మహేందర్ సమరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండలంలో పోలింగ్ అధికారులకు శిక్షణ

**నల్లబెల్లి /సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** రెండో సాధారణ ఎన్నికల 2025 నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నల్లబెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణను సుధాకర్. సతీష్ టివోటీ లచే రిటర్నింగ్ ఆఫీసర్లకు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు, పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. డివిజనల్ ఎలక్షన్ పరిశీలన అధికారి రాజీవ్. ప్రధాన అతిథిగా హాజరై సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో పసర గౌండ రవి. ఎంఈవో అనురాధ, సూపర్ డెంట్ ఎండి అభిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదామణి, జూనియర్ అసిస్టెంట్ శైలేజా, పరమజ్యోతి, టైపిస్ట్



గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ పాల్గొన్నారు.

# వర్షం బీభత్సం ఇంటి ప్రహరీ గోడ కూలి నష్టం





**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** రెండు రోజులుగా కురుస్తున్న వర్షం బీభత్సానికి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వీరభద్ర నగర్‌లో పెద్ద నష్టం సంభవించింది. స్థానిక బానోత్ సంపత్ ఇంటి ప్రహరీ గోడ కూలిపోగా, ఇంటి లోపల ఒక గదిలో కూడా కన్నం పడింది. ఈ ఘటనలో సుమారు రెండు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు విలపిస్తూ తెలిపారు. తాను తీవ్ర ఆవేదనలో ఉన్నానని, ప్రభుత్వం తమను ఆదుకుని న్యాయం చేయాలని వేడుకున్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 26:** శుక్రవారం రోజున



భూపాలపల్లిలో నిర్వహించిన రక్తదానశిబిరం జయవంతమైంది. ప్రజలు సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 103 యూనిట్ల రక్తం సేకరించి ఎంజిఎమ్ ఆసుపత్రి, వరంగల్ వారికి అందజేయడం జరిగింది. 2011 నుండి ఇప్పటి వరకు 5500 యూనిట్లకు పైగా రక్తం సేకరించామని మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజేషన్ %ఐ% ఐటి మాస్టర్ డైరెక్టర్ వెముల శంకర్ తెలిపారు.ప్రతి శిబిరానికి భూపాలపల్లి ప్రజలు విశేషంగా స్పందించడం ఎంతో గర్వకారణమని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇతర ప్రాంతాలతో పోలిస్తే భూపాలపల్లిలోనే అత్యధిక రక్తసేకరణ జరుగుతోందని ఎంజిఎమ్ ఆసుపత్రి వైద్యులు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇది భూపాలపల్లి ప్రజల సేవా మనసుకు నిదర్శనమని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటి మాస్టర్ డైరెక్టర్ వేముల కుమార్, సంగి సురేందర్, సిబ్బంది శ్వేత, శివాజీ, కిరణ్, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఐదవ రోజు మహాలక్ష్మి అమ్మవారిగా దుర్గమ్మ దర్శనం



**నెక్కొండ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** నెక్కొండ పట్టణ కేంద్రంలోని హనుమాన్ బజార్ బొడ్రాయి దగ్గర జరుగుతున్న దుర్గామాత దేవి నవరాత్రుల ఉత్సవాలు ఐదవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కారిగుల సురేష్ ఉన్నారు. వీరే కాకుండా, నెక్కొండ పట్టణ మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, గంద్రకోటి నరేందర్, కొయ్యేడి శ్రీనివాస్, సుదనపు ప్రభాకర్ కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని అందంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ ఉత్సవాలు రాబోయే రోజుల్లో కూడా వైభవంగా కొనసాగుతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

# కొత్తకొండలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో భద్రకాళి



శరన్నవరాత్రి ఉత్సవాల 5వ రోజు అమ్మవారిని లలితా త్రిపురసుందరి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో పి.కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని అమ్మవారి దివ్యదర్శనం పొందారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి. కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు



**టేకుమట్ల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొరల గడిలను కులదొసిన నిప్పు కనిక మన తల్లి సాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ బహుజన హక్కుల కోసం పోరాడిన మహిళా ఉద్యమకారిణి అని, ఆమె పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగానిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు చిలుకాని శంకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,బిఆర్ఎస్ కార్మిక శాఖమండల అధ్యక్షుడు నెరెళ్ల రామకృష్ణగౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య,జంగపల్లి సమ్మయ్య,వైనాల యశ్వంత్,శాస్త్రాల కిరణ్,వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన, మహా అన్నదానం

**- కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

**వరంగల్ సిటీ, జనవరి 26 (ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట హనుమాన్ వీధిలోని ప్రసిద్ధ శ్రీ కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.



ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం ఉదయం అమ్మవారిని మహాలక్ష్మి దేవి అవతారంలో అలంకరించి అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి వానమామలై కృష్ణమాచార్యుల మంత్రోచ్ఛారణల మధ్య విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. వందల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. సాయంకాలం పసుపు కుంకుమలతో వేదోక్త పూర్వక మహర్నవ అభిషేకం నైవేద్యం నిర్వహించారు. అనంతరం మంగళహారతి పవళింపు సేవ చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోలుగొడ్డ సారయ్య, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు మహిళా భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుక లోడు స్వాధీనం డ్రైవర్‌పై కేసు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** అనుమతులు లేకుండా ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్‌ను ముల్కనూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ రంజిత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.




**మిస్సింగ్ మొబైల్ యజమానికి చేరవేత:** ముల్కనూర్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ సాయంతో ఒక మిస్సింగ్ మొబైల్‌ను ట్రేస్ చేసి యజమానికి తిరిగి అందజేశారు. సాంకేతికత ఆధారంగా పోలీసులు చూపిన కృషి ప్రజల ప్రశంసలు పొందుతోంది.

## పాలకుర్తిలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరు నవీన్**

**పాలకుర్తి సెప్టెంబర్26/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ యోధురాలు వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తిని నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో మైలు రాయిగా నిలిచిన తొలి మహిళాని తెలిపారు. ఆమె చరిత్ర రేపటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, కడుదుల కరుణాకర్ రెడ్డి, యాకుబు నాయక్, గాదెపాక శ్రీనివాస్, ఎండీ యాకుబ్,ఎండీ



రాజ్ మహమ్మద్ మండల మైనార్టీ నాయకులు కందుకూరి రాజేంద్ర చారి,జంపాల అంజయ్య,లొంక మల్లేష్,కోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిన డాక్టర్ మన్మోహన్ సింగ్

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

**పాలకుర్తి సెప్టెంబర్ 26/ ప్రజా జ్యోతి /** దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి తో దేశం గర్వించదగ్గ నేత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందు నడిపించిన గొప్ప నాయకుడని,దేశం గర్వించదగ్గ నేతని అన్నారు. దేశాన్ని వారు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, పేదలకు ఉపాధి హామీ పథకాన్ని, సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చి ఎంతో మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని అన్నారు. దేశానికి ప్రధానమంత్రిగా ఉండి సామాన్య జీవితం గడిపిన గొప్ప వ్యక్తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్




కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, మాజీ ఎంపీపీ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, వి ఆర్ ఫౌండేషన్ అధినేత మెలుగురి యాకన్న గౌడ్, జలగం కుమార్,మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, నీరటిచంద్రయ్య, నల్ల మాస రమేష్, నారగోని ఎల్లయ్య, గద్దం వరుణ్ బాబు, మంగ శోభన్ బాబు, గాదపాక ఎల్లయ్య,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో ప్రమాదం నుంచి తప్పిన చంద్రుగొండ బస్సు..ప్రయాణికులు క్షేమం






**సంగెం,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):** వరంగల్ నుండి సంగెం రూట్‌లో నడుస్తున్న %ూ03 ఖీ% 9089 నంబరు గల చంద్రుగొండ బస్సు శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సంగెం%-%తిమ్మాపురం రోడ్డులో అదుపు తప్పి బ్రిడ్జి చివర ఒరిగింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. డ్రైవర్ సురేష్ కథనం ప్రకారం.. తిమ్మాపురం వైపు నుండి వస్తున్న ద్విచక్రవాహనాన్ని బస్సు ఎదురుగా రావడంతో తప్పించబోయే క్రమంలో బస్సు డ్రైవర్ స్టీరింగ్ పై నియంత్రణ కోల్పోయి బ్రేకులు వేయడంతో దీంతో బస్సు రహదారి పక్కకు ఒరిగి బ్రిడ్జి చివర ఆగిపోయింది. ఈ ఘటనతో అక్కడి ప్రయాణికులు,గ్రామస్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అయితే సమయానికి డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు. అనంతరం ఘటన స్థలాన్ని తహసీల్దార్ రాజ్ కుమార్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ముల్కనూరు సహకార సంఘం నుంచి సభ్యులకు బోనస్ ప్రకటింపు

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** ముల్కనూరు సహకార గ్రామీణ పరపతమరియు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు (2024%-%25) సంవత్సరానికి గాను బోనస్ మంజూరు చేయనున్నట్లు సొసైటీ అధికారులు తెలిపారు. ఖరీఫ్%-%2024 మరియు రబీ%-2024-%25 సీజన్లలో సభ్యులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సొసైటీలో విక్రయించి, ఎస్ ఏ ఓ, ఎం టి ఓ (ఎలక్ట్రికల్ మోటార్, పైప్‌లైన్) అప్పులకు జమ చేసుకున్న వారికి



ఈ బోనస్ లభ్యం కానుంది. దీంట్లో భాగంగా లోకల్ సన్నాలు (బి.పి.టి, ఆర్.ఎన్.ఆర్) పై క్వింటాల్‌కు రూ.200 (ఖరీఫ్ సీజన్‌కు మాత్రమే), లోకల్ దొడ్డు రకాలపై రూ.100, వరి విత్తనాల సన్నాలు (బి.పి.టి, ఆర్.ఎన్.ఆర్) పై క్వింటాల్‌కు రూ.200, వరి విత్తనాల దొడ్డు రకాలపై రూ.125 మరియు పత్తి పై క్వింటాల్‌కు రూ.300 బోనస్ చెల్లించనున్నారు.